# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




## యెన్నంకు రిటర్న్ గిఫ్ట్!



శిక్షణ శిబిరంలో విద్యార్థులు (ఫైల్)

- 80 స్కాలర్‌షిప్‌లలో 60 మనవే..
- ఎన్ఎంఎంఎస్‌లో పాలమూరు విద్యార్థుల ప్రతిభ
- ఎమ్మెల్యే యెన్నం ప్రోత్సాహం
- సొంత నిధులతో ప్రత్యేక శిక్షణ
- ఫలించిన మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ కృషి



ఫౌండేషన్ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 18 ప్రభాతవార్త:** విద్యార్థులు చెప్పినట్లుగానే సాధించి చూపించారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్‌లో సత్తా చాటారు. ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో 30 రోజులపాటు శ్రమించి.. కష్టమైన ఇష్టపడి చదివి..తమకు అన్నీ వేళల అండగా నిలిచిన ఎమ్మెల్యే యెన్నంకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు.. జిల్లాలో 80విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక కాగా 60మంది విద్యార్థులు మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి సెలెక్ట్ కావడం విశేషం. పాలమూరు (మహబూబ్ నగర్) ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. జాతీయ స్థాయి ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో జిల్లాకు 80 స్కాలర్ షిప్‌లు రాగా అందులో 60 మంది స్కాలర్ షిప్ సాధించిన వారు ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ నుండి రావడం గమనార్హం. మహబూబ్‌నగర్ విద్యార్థులు ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో ఉమ్మడి జిల్లాలో చర్చనీయాంశం అయింది. గ్రామీణ నేపథ్యం, పరిమిత వనరులు, సాధారణ కుటుంబాల – మిగతా4లో..

### ఆత్మవిశ్వాసం పెరిగింది..



నాకు మా విద్యా వాలంటీరు, మా హెడ్మాస్టరు ఎన్ఎంఎంఎస్ క్యాంపు కు పంపించడం జరిగింది అక్కడ ప్రతిరోజు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా నేను ఎన్ఎంఎంఎస్‌లో సెలెక్ట్ అయినందుకు నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. తప్పకుండా పదవ తరగతిలో కూడా మంచి జిల్లా ర్యాంకులు సాధిస్తానని నమ్మకం ఏర్పడింది. ఈ అవకాశం కల్పించిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి వందేమాతరం ఫౌండేషన్‌కు ధన్యవాదాలు

విద్యార్థి ఎం.నవ్య,జడ్పీహెచ్ఎస్, ధర్మాపూర్

### ఉన్నత లక్ష్యంతో సాగుతా..



ఎన్ఎంఎంఎస్ ప్రత్యేక శిక్షణ ద్వారా మెరిట్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రత్యేక శిబిరంలో శిక్షణ పొందడం నాకు ఒక మంచి మార్గదర్శకంగా నిలిచింది. ఇకపై నేను చదువు పట్ల మరింత శ్రద్ధ పెట్టి, జీవితంలో ఏదైనా గొప్పది సాధించడమే నా లక్ష్యంగా ముందుకు సాగుతాను. నా విజయానికి సహకరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి, ఉపాధ్యాయులకు, నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు.

మల్లిక, జడ్పీహెచ్ఎస్,బోయపల్లి

### ఎమ్మెల్యే సహకారం మరువలేనిది..



మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, మహబూబ్ నగర్ ఫస్ట్ వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంతో విశేష ఫలితాలను సాధించాం. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని 35 ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రత్యేక పరీక్ష ద్వారా ఎంపిక చేసిన 120 మంది విద్యార్థులకు సమగ్రంగా, లక్ష్యంతో కూడిన శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, పోటీ పరీక్షలపై స్పష్టమైన అవగాహన కల్పించాం. ఈ కృషి ఫలితంగా, శిక్షణ పొందిన విద్యార్థుల్లో 60 మంది స్కాలర్ షిప్ సాధించడం ఎంతో గర్వకారణం. ఇది విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల, విద్యా వాలంటీర్ల యొక్క కృషి, నిర్వాహకుల నిబద్ధతకు ఈ ఫలితాలు నిదర్శనం. ఈ విజయంతో మహబూబ్ నగర్ ప్రాంతం విద్యారంగంలో మరోసారి తన ప్రతిభను చాటుకుంది. భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని, మరికొంతమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తమవుతోంది.

రవీందర్‌రెడ్డి, కోఆర్డినేటర్ వందేమాతరం ఫౌండేషన్

---

## గ్యాస్ పైప్ లైన్ లీకేజీ కాకుండా

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- గ్యాస్ పైప్ లైన్ తమ పొలాల్లో ఎక్కడి నుండి వెళుతుందో గ్రామస్తులు, రైతులకు అవగాహన ఉండాలి
- 18 మీటర్ల పరిధిలో ఎలాంటి తవ్వకాలు జరపవద్దు
- ఏదైనా గ్యాస్ లీకేజ్ గుర్తిస్తే సైన్ బోర్డు పై రాసి పెట్టిన నెంబరు కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



గ్యాస్ పైప్ లీకేజ్ పై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వనపర్తి, మార్చి 18 ప్రభాతవార్త :** ఎల్‌పీజీ గ్యాస్ పైప్‌లైన్ వద్ద 18 మీటర్ల పరిధిలో ఎటువంటి తవ్వకాల పనులు చేయరాదని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మండల పరిధిలో పెద్ద గూడెం గ్రామంలో హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ఇంటర్మీడియట్ పిగ్గింగ్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్‌సైట్ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తమిళనాడులోని హసన్ నుండి 650 కిలోమీటర్ల లో చర్లపల్లికి వెళుతున్న హిందూస్తాన్ పెట్రోలియం కంపెనీ లిమిటెడ్ (హెచ్. పి సి ఎల్) గ్యాస్ పైప్ లైన్ వనపర్తి జిల్లాలోని పెబ్బేరు, వనపర్తి, ఘనపూర్ గుండా హైదరాబాద్ లోని చర్లపల్లికి చేరుకొని అక్కడి నుండి సిలిండర్లు నింపి గృహావసరాలకు పంపిణీ అవుతుంది. ఈ పైప్ లైన్ వెళుతున్న గ్రామ పరిధిలో ఎక్కడైనా పొరపాటున గ్యాస్ పైప్ లైన్ లీకేజీ అయితే భారీ నష్టం జరగకుండా ఏ విధంగా నివారించాలి అనే విషయాల పై హెచ్.పి.సి.ఎల్ కంపెనీ వారు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌పీసీఎల్‌కు చెందిన అన్ని స్పందన బృందాలు పాల్గొని పైప్ లైన్ లీకేజీలు ఏర్పడినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలను కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించాయి. ఎల్‌పీజీ పైప్‌లైన్ లీకేజీ జరిగిన సందర్భంలో అమలు చేసే ఎమర్జెన్సీ విధానాన్ని స్పష్టంగా వివరించారు. భద్రతా చర్యలు, పైప్‌లైన్ లీకేజీ నివారణ ప్రక్రియలను సమగ్రంగా చూపించడం, హెచ్‌పిసీఎల్‌కు చెందిన ఉన్నతాధికారులు డీజీఎం అనూజ్ బరోనియా, ఆపరేషన్స్ మేనేజర్ శశిధర్ రెడ్డి వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌పీజీ గ్యాస్ పైప్‌లైన్ చుట్టూ 18 మీటర్ల పరిధిలో ఎటువంటి తవ్వకాల పనులు చేయరాదని రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. రైతులు తమ పొలాల వెంబడి పోతున్న గ్యాస్ పైప్ లైన్ లీకేజీ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్యాస్ పైప్ లైన్ తమ పొలాల్లో ఎక్కడి నుండి వెళుతుందో గ్రామస్తులు, రైతులకు అవగాహన ఉండాలని సూచించారు. పైప్ లైన్ కేవలం 1.5 మీటర్ల లోతులో ఉంటుంది. కాబట్టి పైప్ లైన్ కు ఎడమ వైపున 6 మీటర్లు, కుడివైపున 12 మీటర్లు మొత్తం 18 మీటర్ల పరిధిలో ఎలాంటి తవ్వకాలు జరపవద్దని సూచించారు. పొరపాటున ఏదైనా గ్యాస్ లీకేజ్ –మిగతా3లో..

---



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

## తాగునీటి ఇబ్బందులు

# రానీయొద్దు

### మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్త ఆదేశం

### వివిధ శాఖల అధికారులతో సమావేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 18 ప్రబాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, హాస్టళ్ల ఏరియా ఆసుపత్రిపి. హెచ్‌సిలు, సబ్ సెంటర్‌లలో వేసవిలో త్రాగునీరు, పారిశుద్ధ్యం డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం మిషన్ భగీరథ ,వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్,విద్యా శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా త్రాగు నీరు,పారిశుధ్య కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తాగు నీరు, వర్షపు నీరు నిల్వ, టాయిలెట్‌లు తదితర సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, పిహెచ్‌సిలలో ప్రాధాన్యత నిచ్చి విద్య, వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. వేసవిలో త్రాగు నీటి సమస్య, డ్రైనేజీ, పారిశుద్ధ్యం చర్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో త్రాగు నీరు సమస్య,టాయిలెట్ సమస్య లపై చర్చించారు. జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో – మిగతా3లో..

---

## రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని

# బాధితుల ఆవేదన!

**నర్వ, మార్చి 18 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల తహాసిల్దార్ కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్ లు గత కొద్ది రోజులుగా ఆగిపోయాయని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ పనిచేస్తున్నా తహాశీల్దార్ మల్లా రెడ్డి దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడం జరిగింది. తర్వాత డిప్యూటి తహాశీల్దార్ కాళప్పకు కు ఇన్చార్జి భాధ్యతలు ఇవ్వడం జరిగింది. దీంతో అప్పుడప్పుడు కొన్ని రిజిస్ట్రేషన్ల ను చేయడం జరిగింది.తర్వాత ట్రెయినీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ను శిక్షణ లో భాగంగా ఒక నెల రోజుల పాటు నర్వ తహాశీల్దార్ గా కేటాయించారు. రిజిస్ట్రేషన్లను ట్రెయిన్ కలెక్టరు చేశారు. ఈ నెల 11వ తేదీ వరకు ఒక నెల కాలం పూర్తవడం తో బదిలీపై వెళ్లారు. మళ్ళీ ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన తహాశీల్దార్ మల్లారెడ్డి నర్వ తహాశీల్దార్ గా భాద్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం నారాయణపేట జిల్లా కలెక్టరు కూడా బదిలీపై వెళ్లారు. కలెక్టర్ కూడా లేక పోవడంతో తహాశీల్దార్‌కు డిజిటల్ టోకెన్ రావడంలో జాప్యం జరిగింది. దీంతో కొద్ది రోజులుగా అన్ని రకాల రిజిస్ట్రేషన్ లు ఆగిపోయాయి. దీంతో – మిగతా3లో..

---

## నవోదయ కాంతుల పెన్నిధి

# ఉగాది



- సృష్టి రచన జరిగిన రోజు
- షడ్రుచుల సమ్మేళనం.. కోయిలల మధురగానం
- వసంత రుతువు ఆగమనం.. పుడమితల్లి పులకరింపు



**భూత్పూర్,మార్చి 18,ప్రభాతవార్త :** యుగానికి నాంధిగా ఉగాదిని చెప్పుకుంటారు.విధాత బ్రహ్మ సృష్టిరచన జరిపిన పుణ్యదినంగా ఉగాదిగా పరిగణిస్తారు.వాస్తవానికి ఉగాదికాదిది యుగాది అని అర్థం.అంటే యుగం ఆరంభం ఉగాది రోజునే అయిందట.ప్రకృతి అందాలకు ఆరంభం కూడా ఉగాది రోజునే జరుగుతుందట.ఎంచేతంటే వసంత రుతువు ఆగమన అడుగిడు రోజు కూడా ఉగాదే కావడం గమనార్హం.తెలుగు అరవై నెలల్లో మొదటి నెల చైత్రం మాసం ఉగాది రోజు నుంచే ఆరంభమౌతోంది.తెలుగు సంవత్సరాలు ప్రభవతో మొదలై అక్షయతో ముగుస్తాయి.అరవై సంవత్సరాలు ప్రతీ ఏటా పునరావృతమౌతుంటాయి.విశ్వావసు నామ సంవత్సరం నుంచి ఈ ఉగాది రోజు నుంచి పరాభవ నామ సంవత్సరంగా పిలుస్తున్నాము.వసంత రుతువు కాబట్టి ప్రకృతిఅందాలకు కొదవలేకుండా మోడువారిన చెట్లన్ని చిగురించి పచ్చగా కళకళలాడుతాయి. కోయిలలు మధురగానాలతో మనల్ని ఈ వసంతరుతువులో మైమరిపింపజేస్తాయి. మంగళకరానికి శుభప్రదంగా చెప్పబడే మామిడితోరణాలు ఇంటి గుమ్మాలకు కట్టి ఉగాది రోజును శుభదినంగా భావిస్తారు.కొత్త ఏడాది ఉగాది రోజున షడ్రుచుల్ని తీపి వంటకం, పానకాన్ని(పచ్చడి) తయారు చేసుకుని ఇంటిల్లిపాదితో పాటు మిత్ర,బంధువర్గంతో ఆస్వాదిస్తారు. హేమంత, శిశిర రుతువు నుంచి మనం వసంత రుతువులోకి అడుగిడే తరుణంలో రుతువు మారుతున్న నేపథ్యంలో గ్రహకతువులు,రుతువుల దోషం వల్ల ఏర్పడే వాత,పిత్త,కఫ,దోషాలను ఉగాది ప్రతీ ఏటా చైత్రమాసం శుక్లపక్ష పాడ్యమి రోజున జరుపుతారు. యుగం ఆరంభకాక మునుపు పూర్వం సామకుడను రాక్షసుడు ఘోరమైన తపస్సు ఆచరించి తనకు దేవతలు,మానవుల నుంచి చావులేకుండా వరం కోరగా బ్రహ్మ సోమకుడి తపస్సుకు మెచ్చిన బ్రహ్మ సోమకుడికి వరం ప్రసాదిస్తాడు.బ్రహ్మచే యోగనిద్రలో ఉన్నప్పుడు వేదాలను తస్కరించి వేదాలను సముద్ర భూగర్భాన దాచాడట.అప్పుడు బ్రహ్మ సృషిని చేసేందుకు వేదాలు లేవని కలత చెందగా,ధర్మాన్ని నిలబెట్టేందుకు శ్రీమహావిష్ణువు దశావతారాలలో తొలి అవతారమైన మత్స్యావతారమెత్తి సముద్ర భూగర్భంలో ఉన్న సోమకుని ధ్రుంచి వేదాలను తీసుకుని తిరిగి బ్రహ్మకు అప్పగించగా,బ్రహ్మ ఉగాది రోజునే సృష్టిని ఆరంభిస్తాడట.సృష్టిని బ్రహ్మ రచనచేస్తూ యుగ ఆదిగా పరిగణిస్తాడట,యుగ ఆదినే నేడు ఉగాదిగా పెద్ద పండుగగా జరుపుతారు.ఉగాది రోజున గాచార గ్రహ దోశాలపంచాంగ శ్రవణాల ద్వారా తెలుసుకుంటారు. కొత్త సంవత్సరం తెలుగువారు తమ కుటుంబ సమేతంగా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.పండుగను తెలుగు రాష్ట్రాల ప్రజలేకాకుండా గుజరాత్,మహారాష్ట్ర,కర్నాటక ,కేరళ,తమిళనాడు రాష్ట్రాలలో ఎంతో ఇష్టంగాను,ప్రీతిపాత్రంగా నిర్వహిస్తారు.

---

## ప్రశాంత వాతావరణంలో

# పరీక్షలు నిర్వహించాలి

### పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి,మార్చి 18 ప్రభాతవార్త :**జిల్లాలో పదోతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం కలెక్టర్ వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్సెస్సీ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ విచారణ చేయగా, మొత్తం 242 మంది విద్యార్థులకు గానూ, బుధవారం నిర్వహించిన హిందీ పరీక్షకు 242 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణలో ఎటువంటి తప్పులు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసీల్దార్ రమేష్ రెడ్డి, పరీక్ష కేంద్రం సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

---

# ఏటీసీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

- ఏటీసీకి అనువైన భూమి కేటాయింపుకు అధికారులకు ఆదేశాలు
- కొండారెడ్డిపల్లిలో ప్రభుత్వ భూమి పరిశీలించిన కలెక్టర్




అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:**నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏటీసీ ఏర్పాటుకోసం అనువుగా ఉన్న భూమిని ప్రత్యక్షంగా సందర్శించిన కలెక్టర్, స్థల పరిమాణం, చేరుకునే మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను భూమికి సంబంధించిన రికార్డులు, యాజమాన్య వివరాలు, అందుబాటులో ఉన్న విస్తీర్ణం వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేయడంలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన మార్గదర్శకాలను తక్షణమే విడుదల చేయాలని వంగూర్ తహసిల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ భూమి ఎంపిక విషయంలో ఏటీసీకి చెందిన సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి – మిగతా3లో..

---

## ఆయిల్ పామ్ సాగుకు

# రైతులను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్




మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల మార్చి 18,ప్రభాతవార్త :** సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు చేస్తే మంచి ఆదాయం వస్తుందని, రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఆయిల్ పామ్ సాగు, వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎరువుల దుకాణాల్లో యూరియా కొరత లేకుండా రైతులకు సరఫరా జరగాలని ఆదేశించారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వేగ వంతం చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో జోగులాంబ గద్వాల జిల్లా చివరి స్థానంలో ఉందని, ఉద్యానవన వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలోనూ సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సర్పంచుల సహకారంతో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయిల్ పామ్ పంటల ఉపయోగాలపై ముద్రించిన కరపత్రాలను రైతులకు అందజేయాలని సూచించారు. రైతులు పండించిన ఆయిల్ పామ్ పంటలు కొనుగోలు చేసేందుకు జిల్లాలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, కోపరేటివ్ అధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ


కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 18 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 207 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులు మంజూరు చేయబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తిరుపతయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, తహసీల్దార్, దామరగిద్ద సర్పంచ్ కనికి రెడ్డి, శరన్ నాయక్ తాండ సర్పంచ్, బాపనపల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్, మాధవరెడ్డి, అలాగే మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు లక్షల్లో ఆస్తి నష్టం

**ఆత్మకూర్ మార్చి 18, ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాలతో పాటుగా గ్రామంలోని ఏటి కాడి ఆనంద్ ప్రహరీ గోడలో ఒక్కసారిగా పిడుగుపాటు పడడంతో కాంపౌండ్ లోని చెట్లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఏటి కాడి ఆనంద కాంపౌండ్ ఆవరణలో ఈదురుగాలులకు పిడుగు పడటంతో గ్రామంలో ఒక్కసారిగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పిడుగుపాటుకు పరిసర ప్రాంతాల లో చెట్లు పూర్తిగా దగ్ధం కావడమే కాకుండా గ్రామంలోని పలు గృహాలలో ఫ్యాన్లు మరియు ఫ్రిజ్జులు, టీవీలు షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోవడంతో గ్రామంలో లక్షలాది రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని గ్రామస్తులు విలేకరులతో మొరపెట్టుకున్నారు. గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి పిడుగుపాటుకు గురై పలువురు ఆస్తి నష్టం సంభవించడంతో ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఉగాది శుభాకాంక్షలు

**దేవరకద్ర,మార్చి 18 ప్రభాతవార్త:** తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, ఆరోగ్యం, నింపాలని,శ్రీ పరాభవ నామ సంవత్సరంలో దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు,అన్నిశుభాలు కలగాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,మండలాలలో,పల్లెల్లో, పట్టణాల్లో, ప్రతి ఇల్లు కలకలలాడాలని, మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ ఉగాది రోజు ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు, నిండాలని ఆయన అభిలషించారు. ఉగాది పండుగ తెలుగు సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరు కొత్త సంవత్సరంలో ప్రజల జీవితాల్లో అభివృద్ధి, శ్రేయస్సు, నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది పర్వదినం, ఆనందం, విజయాలను, తీసుకురావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు.

## గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకం: ఎంపీడీఓ

**చిన్న చింతకుంట, మార్చి 18 ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకమని ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. బుధవారం మూడవరోజు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను తమవార్డుల్లోకి తీసుకెళ్లే బాధ్యత వార్డు సభ్యులపై ఉంటుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి వార్డు సభ్యుడు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. మీమీ గ్రామాలలోని వార్డులలో సమస్యలపై ఎప్ప టికప్పుడు గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి వార్డు అభివృద్ధికి కృషి చేయాల ని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒక్కమారు జరిగే గ్రామసభలలో గ్రామాభివృద్ధికి వార్డు సభ్యులు సూచనలను అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతి వార్డు సభ్యుడు తెలుసుకొని ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సూపరిండెంట్ విజయభాస్కర్, ఉపాధి ఏపీవో నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.


శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ


ముస్లిం సోదరఉలకు రంజాన్ తోఫాలు అందజేసిన దృశ్యం

**అడ్డాకుల, మార్చి 18 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తరఫున ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ తోఫాలను దేవరకద్ర శాసనసభ్యులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి ఆధ్వర్యంలో అడ్డాకుల మండలానికి చెందిన వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాలను అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శేఖర్, డిప్యూటీ తహసిల్దార్ ఖలీల్, మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కె.నాగిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, జగ్గన్న, వేగనాద్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, జగదీష్, ఫ్రేమ్, రమేష్, వెంకటయ్య,బుచ్చన్న, వివిధ గ్రామాల మైనార్టీ సోదర ,సోదరిమణులు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ


విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం

**చిన్నచింతకుంట,మార్చి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సాందీప ప్రాథమికోన్నత పాఠశా లలో బుధవారం స్వపరి పాలన దినో త్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యబోధన చేశారు. డీఈవోగా దినా, ఎంఈఓగా ఆదిబ్, హెచ్ఎంగా నిఖిల్, పిఈటిగా ప్రణీత్‌లు వ్యవహరించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులు విద్యార్థులకు చక్కటి బోధన అందించి ప్రతిభ చూ పారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కాంతయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎదుర్కొనే సమస్యలు,బాధ్యతలు ఉపాధ్యాయుల వ్యవహరించిన విద్యార్థులకు అవగాహన వస్తుందన్నారు. ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులకు తీపి గుర్తులుగా మిగులుతాయని ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఉపాధ్యాయు బృందం పాల్గొన్నారు.

## క్రీడా వేడుకను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య

**మాగనూర్, మార్చి 18 ప్రభాతవార్త :** పాలమూరు పార్లమెంటు పరిధిలో ఏప్రిల్ 9 నుండి 24 వరకు నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని క్రీడాకారులు విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో వాల్ పోస్టర్ విడుదల చేసి పత్రికా సమావేశంలో మాట్లాడారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడలు మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన జట్లకు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. 16 నుండి 45 సంవత్సరాలు నిండిన బాల,బాలికలు క్రీడ పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను కనబరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. వాల్ పోస్టర్‌లో ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి క్రీడాకారులు వారి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉమ్మడి మాగనూర్ మండలం అధ్యక్షులు జయనంద్ రెడ్డి, నల్ల నర్సప్ప, జనరల్ సెక్రెటరీ అశోక్ గౌడ్, తిమ్మప్ప, యువ నాయకులు సుమంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను పెంచాలి

**కౌకుంట్ల, పేరూరు, పిహెచ్ సిలను**

**కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలి**

**దేవరకద్ర, చిన్నచింతకుంటలో రెండు**

**డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలి**

**వివిధ అంశాలపై అసెంబ్లీలో**

**మాట్లాడిన దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్**


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర,మార్చి 18 ప్రభాతవార్త:** కౌకుంట్ల పిహెచ్‌సి, పేరూరు గ్రామ పీహెచ్‌సిలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అసెంబ్లీలో కోరారు. ఈ సందర్భంగా జిఎంఆర్ అసెంబ్లీలో మాట్లాడుతూ పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని సం బంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలంటే ఆసుపత్రులలో సౌకర్యాలు వైద్య సిబ్బంది పెరగడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పీ హెచ్‌సీలో సరిపడా వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేస్తే నిపుణులైన డాక్టర్లు మెరుగైన చికిత్స సదుపాయాలు అందుబా టులో వస్తాయని ఎమ్మెల్యే అన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల సంఖ్యలను పెంచాలి..**

ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్ల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, నియోజకవర్గంలోని ప్రతి మండలంలో రోగుల సంఖ్య పెరిగినందున ఆయా ఆసుపత్రులలో డాక్టర్ల సంఖ్యను పెంచాలని,గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నారని, అందువల్ల వైద్య సేవలు మెరుగుపడాలంటే అవసరమైన సంఖ్యలో డాక్టర్లను నియమించాలని ఆయన కోరారు.

**ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేయాలి..**

నియోజకవర్గంలో 67 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉంది. ప్రాంతంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ట్రామా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అసెంబ్లీలో కోరారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గాయపడిన వారికి వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు ట్రామా సెంటర్ ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రమాదాల సమయంలో బాధితులను దూర ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తరలించాల్సి వస్తుందని, దీంతో చికిత్స ఆలస్యం అవుతున్నదని పేర్కొన్నారు. ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తే ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించి, ప్రాణాలను కాపాడే అవకాశం పెరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించే దిశగా ప్రభుత్వం వెంటనే ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.

**డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలి...**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దేవరకద్ర, చిన్న చింతకుంట మండలాలలో రెండు డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, దీంతో రోగులు వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. స్థానికంగా డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తే రోగులకు సమీపంలోని చికిత్స అందడంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు.

## పోలీసు క్రికెట్ జట్టుకు జెర్సీలను అందజేత : జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

**పోలీసు క్రికెట్ జట్టుకు స్పాన్సర్ అహ్మద్ ప్రోత్సాహం**

**జెర్సీలతో పోలీస్ జట్టుకు నూతన ఉత్సాహం**

**సమాజం నుండి**

**పోలీసులకు లభిస్తున్న మద్దతుకు నిదర్శనం**


పోలీసులకు జెర్సీ టీషర్టు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి, మార్చి 18 ప్రభాతవార్త :** పోలీసులు కేవలం విధుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచడం అభినందనీయమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి నివాసి, సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు, పవర్ గ్రిడ్ రిటైర్డ్ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ మేనేజర్ అహ్మద్ బిన్ మహమ్మద్ సహకారంతో వనపర్తి జిల్లా పోలీసు క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేసిన జెర్సీలు, క్యాప్‌లు (క్రికెట్ జట్టు డ్రస్ కోడ్)ను జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, చేతుల మీదుగా పోలీసు క్రికెట్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, విధుల్లో మరింత సమర్థతకు దోహదపడతాయని పోలీసు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అహ్మద్ బిన్ మహమ్మద్ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. స్పాన్సర్ చేసిన జెర్సీలు, క్యాప్‌లతో పోలీస్ క్రికెట్ జట్టు మరింత ఉత్సాహంతో ప్రతిభ చూపుతారని ఎస్పీ అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,వనపర్తి సీఐ,రత్నం, సిసిఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం


సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**వడ్డేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :** ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండలం పరిధిలోని కొంకల గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని చేపట్టిన ఈ పనులు గ్రామ ప్రజలకు ఎంతోకాలంగా శాశ్వత పరిష్కారాన్ని అందించ నున్నాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ సర్పంచ్ వి.జ్యోతి వరదరాజు, ఉప సర్పంచ్ సంజీవ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రధాన ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండడం, చెత్త సమస్యలు తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని వివరించారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామాభివృద్ధి దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు యనుముల నాగరాజు యోగి రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి పనులు మరింత వేగంగా చేపడతామని హామీ ఇచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణంపై గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ తమ గ్రామానికి ఈ పనులు మంజూరు చేయించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి దిశగా కొంకల గ్రామం ముందుకు సాగుతుందని, మరిన్ని సౌకర్యాలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ జ్ఞానేశ్వరి, ఏఈ ప్రశాంత్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఏనుముల నాగరాజు, యోగి రెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ బతుకన్న, ఇందిరమ్మ కమిటీ మెంబర్ పురుషోత్తం, చిన్న తిమ్మప్ప, మసీక సేరవన, నాగన్న, వడ్డే మదిలేటి, హరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి : డిఈఓ


విద్యార్థులతో తెలుగు నెలలను చదివిస్తున్న డీఈవో ప్రవీణ్

**చిన్న చింతకుంట, మార్చి 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్ష వ్రాయాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఎలా పరీక్ష రాస్తున్నారు అని వివరాలను చీఫ్ సూపరింటెండెట్ గంగయ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అక్కడి నుంచి నేరుగా మండల ప్రాథమిక పాఠశాల, భవిత సెంటర్‌ను పరిశీలించారు. భవిత సెంటర్‌లో విద్యార్థులకు ఎలాంటి బోధన అందిస్తున్నారు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఎక్కువ సంఖ్యలో తల్లిదండ్రులు వచ్చేలా చూడాలన్నారు. మండల పరిషత్ బాలురు, బాలికల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న బోధనలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఆయన సూచించారు. బోర్డుపై తెలుగు నెలలను విద్యార్థులతో చదివించారు. విద్యార్థులకు తీసివేత, కూడికలపై బోర్డుపై చేసి చూయించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను చక్కగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. వీరి వెంట సిఆర్ పి ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి : వ్యవసాయ అధికారి


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి అరవింద్ కుమార్

**ఆత్మకూర్ మార్చ్ 18, ప్రభాతవార్త;** రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడి పంటలు పండించేందుకు సహకరించాలని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి అరవింద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సేంద్రీయ ఎరువుల వాడకంలో మెలకువలను రైతులకు వివరించేందుకుగాను బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో గల రైతు వేదికలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచి పోషించేందుకుగాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులను ఉత్సాహపరిచేందుకు తమవంతు కృషి చేస్తుందని అందులో భాగంగానే రైతులు కూడా రసాయన వాడకాలు తగ్గించి సేంద్రియ ఎరువుల ద్వారా పంటలు పండించేందుకు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా రైతుల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భవిష్యత్తు తరాలకు కాలుష్య నివారణ సాధ్యమవుతుందని ఈ విషయాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆరేపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షత వహించగా పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా కొనసాగుతున్న

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం


జెసిబి తో పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్న గ్రామ సర్పంచ్

**కెటిదొడ్డి మార్చి 18, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "99" రోజుల కార్యచరణ లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామం లో గ్రామ సర్పంచ్,పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పారిశుద్ధ్య చర్యలు, చేపట్టారు. రాయిచూరు గద్వాల మెయిన్ రోడ్డు నుంచి పోయే నందిన్నే గ్రామ పంచాయతీ నుండి ఇందిరమ్మ మెయిన్ రోడ్ ఇరువైపులా ఉన్న మట్టి ని , అదేవిధంగా వివిధ కాలనీలో రోడ్లను అక్రమించిన వాటిని జేసిబి లతో తొలగించి కాలనీ లో పారిశుద్ధ్యాని మెరుగుపరచడం , రహదారుల పై నీటి నిలువ లేకుండా చూడడం వార్డుల్లో డ్రైనేజీలను శుభ్రపరచడం ,రహదారుల పరిశుభ్రత పరిరక్షణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ నాగమ్మ వెంకటేష్ ,ఉప సర్పంచ్ ఆర్ పుష్ప, వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పవర్ విడర్ పంపిణీ



పవర్ విడర్ అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 18 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు గోవింద్ రెడ్డికి సబ్సిడీ పథకం కింద మంజూరైన పవర్ విడర్‌ను నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రీకరణ ఎంతో అవసరమని తెలిపారు. తక్కువ శ్రమతో ఎక్కువ పనిని పూర్తి చేయడంలో పవర్ విడర్ వంటి యంత్రాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అజయ్ కుమార్, దామరగిద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఆశన్‌పల్లి గ్రామ సర్పంచ్ వెంకటమ్మ గోపాల్, రైతులు సదానందం, రవీందర్ రెడ్డి, ప్రవీణ్, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**వడ్డేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :** మండలంలో పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య సిబ్బంది వడ్డేపల్లి మండలం కొంకలలో రెండో రోజు 21 మంది రైతులకు చెందిన 46 ఎద్దులు, కోడెలు, దూడలు,ఆవులు, 141 గేదెలు, దున్నపోతులు, దూడ లు, మొత్తం 187 పశువులకు గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాలు వేసారు. ప్రతీ పశువుకు టీకాలు చేయించలని మండల పశు వైద్య అధికారి డా. స్వరూపరాణి అన్నారు. వ్యాధి రాక ముందు జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి లభించి పశువులు ఆరోగ్యంగా ఉంటాయాన్నారు. వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి విఎల్‌వో వరప్రసాద్, ఎల్ఎస్ఏ షేక్ లతీఫ్, శాంతి, ఓఎస్‌లు రవికిరణ్, వెంకటమ్మ, కృష్ణ పాల్గొన్నారు.

18ఎంబిఎన్ఆర్ 14: పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

## యంనోని పల్లిలో రంజాన్ తోఫా పంపిణీ

**- అభివృద్ధి పనుల్లో గ్రామపంచాయతీ ముందంజ**

**ధన్వాడ, మార్చి 18 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని యంనోని పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ బోయ నాగేశ్వర్, ఉపసర్పంచ్ సిద్ధప్పతో పాటు వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో అబ్దుల్ ఖాజా మైనుద్దీన్ నవాబ్ మియా బాబు మైబోలి ఆ గ్రామ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఐక్యతా భావాన్ని ప్రతిబింబిస్తూ పండుగను ఆనందంగా జరుపుకునేలా సహకరించారు. అదేవిధంగా గ్రామంలోని గ్రామపంచాయతీ వర్కర్లకు ఒక జత యూనిఫామ్ అందజేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మిషన్ భగీరథ గేట్‌వాల్ రిపేర్ పనులను కూడా పూర్తి చేశారు.

18ఎంబిఎన్ఆర్ 9: రంజాన్ తోఫా అందజేస్తున్న దృశ్యం

## భూత్పూర్ సాహితీలో ఉగాది ముందస్తు వేడుకలు



భూత్పూర్ సాహితీ హైస్కూల్‌లో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

**భూత్పూర్,మార్చి 18,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సాహితీ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉగాది ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరిస్తూ పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సత్యనారాయణ(సత్యం)తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

◆ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యం

◆ పండుగ వేళల్లో అప్రమత్తత అవసరం : వనపర్తి జిల్లా ఎస్పీ సునితరెడ్డి



**వనపర్తి, మార్చి 18 ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరం పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతికుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం, సుభిక్షం నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సురక్షి తంగా,ఆనందంగా పండుగను జరుపుకోవాలని, ముఖ్యంగా రహదారి భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. పండుగ సందర్భాల్లో అప్రమత్తంగా ఉండి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలపరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజల రక్షణకుకట్టుబడి ఉంటుందని స్పష్టంచేశారు. పోలీసుఅధికారులు, సిబ్బందితమ విధులను మరింత నిబద్ధతతోనిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలని సూచించారు. ఈ ఉగాది పర్వదినం ప్రతిఇంటిలో ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం నింపాలని ఎస్పీ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

## పాఠశాలలో ఉగాది వేడుకలు



పాఠశాలలో ఉగాది పర్వదిన వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**మద్దూరు, మార్చి 18 ప్రభాతవార్త:** గురువారం పాఠశాలకు సెలవు దినం కావడంతో మద్దూరు మండలం పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉగాది పండుగను ముందుగానే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి సంప్రదాయబద్ధంగా వేడుకల్లో పాలొని పండుగన జరుపుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు వీరేందర్ గౌడ్ ఉగాది ప్రాముఖ్యతను వివరించారు. ఉగాది పండుగ ప్రకృతి మార్పులకు సంకేతమని, తెలుగు సంవత్సరానికి ఆది రోజుగా భావిస్తారని తెలిపారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మన జీవితంలోని అనుభవాలకు ప్రతీకలని పేర్కొన్నారు. అలాగే తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, పంచాంగం ఆధారంగా జరుపుకునే పండుగలకు ప్రత్యేకత ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలయ్య, ఉపాధ్యాయులు సాయికిరణ్, హరిచందన, దేవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జల్ది బిందె మహోత్సవం



జల్దిబిందె మహోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

**దామరగిద్ద, మార్చి18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం ఎల్సన్‌పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామికి జల్ది బిందె మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువకులు ఊరబావి నుండి జల్ది బిందెను తీసుకుని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పటేల్ శ్రీధర్, పూజారి శంకర భట్, గ్రామ నాయకులు మాణిక్యప్ప, నారాయణ, సాయప్ప, శ్రీనివాస్, మహాదేవప్ప, బస్వరాజు, జనార్దన్, పరిపూర్ణం, నర్సిములు తదితరులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**భూత్పూర్,మార్చి 18,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ ఎనిమిదో వార్డులో ఉన్న జామియా మజీద్‌లో బుధవారం ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇఫ్తార్ విందునేర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,ఐదోవార్డు కౌన్సిలర్ కెంద్యాలపద్మ,మాజీ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, కొత్తమొల్గర సర్పంచి మలిశెట్టి వెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు కెంద్యాల నరేందర్, కెంద్యాల రాజేష్ ,కెంద్యాల మశ్చందర్, కోరె పవన్ మైనార్టీ నాయకులు అఫ్రోజ్,ఆర్ఎంపీ పాష,సలీం,సాబేర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

**దామరగిద్ద, మార్చి 18 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం బాపనపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల శుభ్రత, డ్రైనేజీ నిర్వహణను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు గ్రామాభివృద్ధికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ అంజప్ప, వార్డు సభ్యులు ఉదయ్, మెట్టు నర్సింహా, దేవేందర్, హన్మప్ప, అంజి, రంగయ్య గౌడ్, జనార్దన్, పంచాయతీ కార్యదర్శి బిందు రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీల కలకలం



ఫ్లెక్సీలను చించివేసి తొలగించిన దృశ్యం



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, మార్చి18 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగాఇఫ్తారు విందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.మంగళవారం ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలనురాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చించి ఫ్లెక్సీలను కట్టెలతో సహా ఎత్తుకు వెళ్లడం జరిగింది. ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇలాంటిపనులు చేయడం మంచిది కాదనిదానికి తగినమూల్యం త్వరలోనే చెల్లించుకుంటారని బిఆర్ఎస్ నాయకులు తెలియజేశారు. అనుమానితులను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని బుధవారం శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## రంజాన్ తోఫాలను అందజేసిన నాయకులు

**మాగనూర్, మార్చి18 ప్రభాతవార్త:** రంజాన్ పండుగనుపురస్కరించుకొని మాగనూర్ మండలంలోని మైనారిటీ సోదరులకు ఈద్‌కా తోఫా కిట్లను రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులుగా మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, నాయకులు ఉజ్జెలి కృష్ణయ్య, శివరాం రెడ్డి, మాగనూర్ సర్పంచ్ జనార్ధనమ్మ, ఉప సర్పంచ్ రాజు పాల్గొన్నారు. ముస్లిం సోదరులు వారి పండుగను ఆనందంతో చేసుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఆర్ఐ బాలరాజుతో పాటు రెవెన్యూ సిబ్బంది, ముస్లిం సోదరులు మహమ్మద్, సుల్తాన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

● పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాస్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత,సైన్స్ తప్పకుండా ఉంటుందని,మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి జిఎన్ శ్రీనివాస్ అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ ఆడిటోరియంలో పరాభవ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలను బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరూ కాపాడాలని ఉపకులపతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి జి. ఎన్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు పంచాంగం శ్రవణం తప్పకుండా వినాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలోనూ సంతోషం, శాంతి ఈ పండుగ తీసుకు వస్తుందని భావించాలన్నారు. ఉగాది పండుగ యొక్క ప్రత్యేకత ఏమిటి అంటే ముఖ్యంగా షడ్రుచులు ఉంటాయన్నారు. ఈ రుచులు కూడా జీవితంలోనే కష్టసుఖాలను తెలుపుతాయన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో,పట్టుదలతో కృషిచేయాలని పేర్కొన్నారు. ఆనాటి కాలంలో ఉండే ఆప్యాయతలు నేడు ఏర్పాటు చేసిన ఈ ఉత్సవాలలో కనిపిస్తున్నాయన్నారు. రిజిస్ట్రార్ రమేష్ బాబు మాటాడుతూ ఉగాది పండుగ కొత్త ఆశయాలను ముందుకు తీసుకు వస్తుందన్నారు. హిందువుల యొక్క జీవితంలో అనేక పండుగలు ఉంటాయన్నారు. అందులో ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత, సైన్స్ తప్పకుండాఉంటుందన్నారు.సంస్కృతి సంప్రదాయాలను కనుమరుగు కాకుండా విద్యార్థులు అవగాహన కల్పిస్తూ సమాజ అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. అలాగే పండుగలు జరుపుకునే విధి విధానాలపై పీహెచ్డీ చేయాలనే ఉందని అన్నారు. ఈ నూతన సంవత్సరం ఏదైనా ఒక కార్యక్రమం ప్రారంభిస్తే అది పూర్తి అయ్యేంతవరకు విస్మరించకుండా కృషి చేయాలన్నారు. ఉగాది పండుగ తోనే వాతావరణంలో మార్పులు మొదలవుతాయనియూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.మధుసూదన్ రెడ్డిఅన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.ఎన్.చంద్రకిరణ్, బిఓఎస్ చెర్మన్ కమర్స్ డా.కె.రాజు కుమార్ ,కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. మార్కోబ్లోనియస్, గద్వాల్ పీజీకళాశాల ప్రిన్సిపల్ డా. వెంకట్‌రెడ్డి, కార్య నిర్వహణ అధికారులు, తెలుగు విభాగపతి డా. మన్నెమోని కృష్ణయ్య, డా. సంధ్యారాణి, అధ్యాపకులు డా. శ్రీనివాసులు, డా.రవీందర్ గౌడ్,డా.ఎస్ఎన్.అర్జునకుమార్,ఎస్.రవికుమార్, ఎమ్.వెంకటేష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉగాది పండగ వేడుకల్లో విద్యార్థులు, పియు సిబ్బంది

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

● రూరల్ సీఐ గాంధీ నాయక్



మాట్లాడుతున్న రూరల్ సీఐ గాంధీ నాయక్

**మహబూబ్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం అని మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ గాంధీ నాయక్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలోని 99 రోజుల కార్యాచరణలో భాగంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ , సైబర్ నేరాలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం,అతివేగంగా డ్రైవింగ్ చేయకపోవడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని,ఓటీపీలు బ్యాంకు వివరాలను ఎవరికీ ఇవ్వకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించి యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత,సైబర్ నేరాల నివారణ మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

## ఎస్‌సి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికై రుణాలు

### ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు

**చిన్న చింతకుంట, మార్చి 18 ప్రభాతవార్త:** మండలంలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీతో బ్యాంకు రుణాలు అందించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా పరిధిలో 2025,26 సంవత్సరానికి రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకు యూనిట్ లకు (70 వరకు), రూ.3లక్షల నుండి రూ.7 లక్షల వరకు (50 నుండి 60 వరకు) సబ్సిడీతో బ్యాంకు రుణాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంలో స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులకు ప్రోత్సాహం కల్పించడం జరుగుతుంద న్నారు. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. అభ్యర్థులు ఆదాయ పరిమితి 21 నుండి 60 సంవత్సరాల మధ్య కుటుంబ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల వరకు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా రేషన్ కార్డు , కుల ధృవీకరణ పత్రం , ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. బిపిఎల్ కు చెందిన అభ్యర్థులకుప్రాధాన్యతనివ్వడం జరుగుతుందనిఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు షెడ్యూల్డ్ కులాల సహకార సేవా సంఘ (ఎస్.సికార్పొరేషన్) ఆన్‌లైన్‌పోర్టల్ హెచ్‌టిటిపిఎస్//.టిజిఒబిఎంఎంఎస్ న్యూ.సిజిజి.జిఓవి.ఇన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తుల స్వీకరణ చివరి తేదీ మార్చి 24 వరకు ఉంటుందన్నారు. ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సేవా సంఘం కార్యాలయం లేదా మొబైల్ నంబర్ 9849905996లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## పిల్లల నైపుణ్యాలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి



వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈఓ తదితరులు

**బిజినేపల్లి, మార్చి 18 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, ఆలోచన సామర్థ్యం, పరిశోధన దృక్పథాన్ని వెలికితీసేందుకు, విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడుతాయని ఎంఈఓ రఘునందన్ శర్మ అన్నారు. పాలెం శ్రీ గాయత్రి హైస్కూల్లో బుధవారం విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి, విద్యార్థులు ప్రదర్శించిన వివిధశాస్త్రీయ నమూనాలు, వినూత్న ఆవిష్కరణలను ఆసక్తిగా పరిశీలించి వారి ప్రతిభను అభినందించారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా వినూత్న ఆలోచనలతో విద్యార్థులు ముందుకు వెళ్లేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. సర్పంచ్ బోనాసి రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిలో విజ్ఞానశాస్త్రం పట్ల ఆసక్తి, వైజ్ఞానిక ఆలోచనలు పెంచేందుకు సైన్స్ ఫెయిర్ దోహదం చేస్తుందని చెప్పారు. విద్యార్థి దశ నుంచే పిల్లలుకొత్త ఆలోచనలతో ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. నూతన ఆవిష్కరణలకు వైజ్ఞానిక ప్రదర్శనలు చక్కటి వేదికని తెలిపారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు గాడి సురేందర్ మాట్లాడుతూ ప్రధానంగా వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వినియోగం వంటివి రోజు రోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు రూపొందించాలన్నారు. విద్యార్థులు రూపొందించిన సుమారు 170 ప్రదర్శనలను మండలంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు ,ప్రిన్సిపల్ ఎండి రఫీ అహ్మద్, ఉప సర్పంచ్ గోవింద్ శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచిన కార్యకర్త బాలపీరు





బాలపిరు డెడ్ బాడీని మెడికల్ కాలేజీకి అప్పజెప్తున్న నాయకులు

**వీపనగండ్ల మార్చి 18, ప్రభాతవార్త:** ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలబడ్డ వ్యక్తి కార్యకర్త నాయకునిగా ఉన్న బాలపీరు అని సిపిఎం పార్టీ కార్యకర్తలు ఆయన సేవలను కొనియాడారు. మంగళవారం సిపిఎం పార్టీకి చెందిన నాయకుడు బాల పేరు అనారోగ్యంతో బాధపడుతూ కనుమూశారు. బుధవారం నాడు ఆయన అంత్యక్రియలు వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామంలో జరిగాయి. అనంతరం బాడీని వనపర్తి మెడికల్ హాస్పిటల్ కు అప్పజెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ఆ పార్టీ కార్యవర్గ సభ్యులు ఎండి జబ్బార్ డిబాల్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీలో ఆయన చేరి పేద ప్రజల కోసం అనేకాల ఉద్యమాలలోపాల్గొని పనిచేసినటువంటి వ్యక్తిఅని వారు అన్నారు. చనిపోయే చివరి వరకు కూడా ఎర్రజెండాను వదలకుండా ఉన్న వ్యక్తి అని అన్నారు. ఆయన త్యాగానికి గుర్తుగా బొల్లారం గ్రామంలో పేద ప్రజలకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ అంత్యక్రియ కార్యక్రమంలో ఎం రాజు సోషల్ మీడియా నాయకులు శంకర్ మండల నాయకులు ఎం కృష్ణయ్య ఆర్ మోలాలి ఆశన్న కాజా హుస్సేన్ దేవేందర్ శ్రీనివాసులో కాకం ఆంజనేయులు బాల గౌడ్ పాల్గొన్నారు.

## గిరిధర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**కల్వకుర్తి, మార్చి 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు తలసాని గిరిధర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదాంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మార్చాల గ్రామానికి చేరుకొని గిరిధర్ రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ గిరిధర్ రెడ్డి సమాజ సేవలో ముందుండి పనిచేసిన వ్యక్తి అని, ఆయన మరణం విశ్వ హిందూ పరిషత్ మరియు సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, కుటుంబ సభ్యులకుతమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలుపాల్గొని గిరిధర్ రెడ్డికి నివాళులర్పించారు.

## గ్యాస్ పైప్ లైన్ లీకేజీ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తిస్తే సమీపంలోని సైన్ బోర్డు పై రాసి పెట్టిన నెంబరు కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో పైప్‌లైన్ వెళ్లే ప్రాంతాల సమీపంలోని రైతుల వివరాలను సేకరించి, ప్రభుత్వ తరఫున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని కోరారు. ఎల్పిజి గ్యాస్ పైప్ లైన్‌లీకేజీ ప్రమాదాల నివారణకు హెచ్పీ సీఎల్ నిర్వహించిన మాక్‌డ్రిల్ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ సందర్భంగా మాక్ డ్రిల్ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్‌కు హెచ్పీసీఎల్ అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్యా నాయక్, డిసిఎస్ఓ కాశీవిశ్వనాథ్, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత శాఖల అధికారులు, హెచ్‌పీసీఎల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏటీసీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

అన్ని పరిపాలనా అనుమతులను త్వరగా పూర్తిచేయాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఏటీసీభవన నిర్మాణపనులు త్వరలో ప్రారంభమయ్యేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు, సాంకేతిక సిబ్బంది, నిర్మాణ సంస్థల ఎంపిక వంటి అంశాలను సమయానుకూలంగాపూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ప్రాంతీయ యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడంతో పాటుడిజిటల్, టెక్నికల్ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించే అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు స్థానిక ఆర్థిక అభివృద్ధికి కూడాఇది తోడ్పడుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపల్, మండల తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని బాధితుల ఆవేదన!

(మొదటి పేజీ తరువాయి)

నాలుగైదు రోజులుగా అన్ని రకాల రిజిస్ట్రేషన్ పూర్తిగా నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారు రోజు కార్యా లయానికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రము వరకు ఎదురుచూసి పనులు కాకపోవడంతో నిరాశతో వెళ్లిపోతున్నారు. ప్రభుత్వము నారాయణపేట జిల్లా కు నూతన కలెక్టరు ను కేటాయించడం జరిగింది. సోమవారం నూతన కలెక్టరుగా ప్రతీక్ జైన్ భాధ్యతలు స్వీకరించారు. కొత్త కలెక్టర్‌ను కేటాయించడంతో డిజిటల్‌టోకెన్ ఒకే కావడంతో పాటు రిజిస్ట్రేషన్‌లు ఎప్పటిలాగానే రెగ్యులర్‌గా కొనసాగుతాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు


(మొదటి పేజీ తరువాయి)

పారిశుధ్య, డ్రైనేజీ సమస్య పరిశీలించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు.పాఠశాలల్లో ఈజీఎస్ ద్వారా మంజూరైన 139 టాయిలెట్‌లలో 58ప్రగతి లో ఉన్నట్లు,3 పూర్తి అయినట్లు డిఆర్‌డిఓ, తెలిపారు.ఈ పనులన్నీ ప్రాధా న్యత నిచ్చి పూర్తి చేయాలనికలెక్టర్ సూచించారు. 1163 అంగన్ వాడిలలో 44చోట్ల త్రాగు నీరు సమస్య ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. మిషన్ భగీరథ ఈ ఈ త్రాగు నీటి సమస్య పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద సిటిజన్ పోర్టల్ ద్వారా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వాటికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేస్తు న్నట్లు డిఆర్‌డిఓ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు594కు గాను173 వ్యక్తి గత మరుగు దొడ్లు మంజూరు చేసినట్లు డిఆర్‌డిఓ తెలుపగా మిగతా వాటిని కూడామంజూరు చేయాలని సూచించారు. కమ్యూనిటీ సోక్‌పిట్‌లు పనులు కూడా సమీక్షించారు.పంచాయతీ కార్యదర్శులు, ఎంపిఓలతో సమీక్షించి పనులు పూర్తికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జయా బాయి, డిఈఓ ప్రవీణ్ కుమార్,జిల్లా సంక్షేమ అధికారిని జరీనా, డిఆర్‌డిఓ నర్సింహులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల నిరసన

**మద్దూరు, మార్చి18 ప్రభాతవార్త :** మద్దూరు మండలానికి చెందిన ఆశ వర్కర్లు బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. రెండు నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే బకాయి జీతాలను చెల్లించడంతో పాటు నెలసరి వేతనాన్ని రూ.18,000కు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యలపరిష్కారం కోసం డిఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ నిరసనలో ప్రమీల, నరసమ్మ, మహేశ్వరి, అనురాధ, జయమ్మ, ప్రమీల రాణి, నిర్మల, సుమిత్ర, లక్ష్మీ, మహిమద, నాగేంద్రమ్మ తదితర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## శ్రీపరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి



ఉగాది కొత్త ఆరంభానికి సంకేతం

ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** ఉగాది రాకతో వసంతం మొదలై తరువులు కొత్త చిగురులు తొడుగుతాయి. అలాగే మన జీవితాల్లోనూ కొత్త ఆశలు, మంచి సంకల్పాలు ప్రారంభం కావాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డిఆకాంక్షించారు.నూతన తెలుగు సంవత్సరం ప్రజల కుటుంబాల్లో ఆర్థిక,ఆరోగ్య,సంతోషాలను నింపాలని కోరుకున్నట్లు తెలిపారు. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని సుఖ దుఃఖాలు సహావివిధ అనుభవాలను సూచిస్తాయని వాటిని సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తాయన్నారు. పరాభవ అంటే మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను ఓడించి విజయానికి పునాది వేసేదన్నారు.తెలుగు ప్రజలసంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక ఉగాది పర్వదినాన్ని అందరూ సంతోషంగా జరుపుకోవాలని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

## రంజాన్ కిట్స్ పంపిణీ

**కల్వకుర్తి, మార్చి18 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డుల ముస్లిం సోదరులకు కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండగలు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సొంతంగా ఆరు రకాల వస్తువులతో పాటు బియ్యాన్ని పంపిణి చేసినట్లు తెలిపారు. దాదాపు 1000 మంది ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లుహన్మనాయక్, పుట్ట రాజశేఖర్, కోడల గణేష్, చిత్తారి శ్రీనివాసులు, షేక్ ఎజాస్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి,మాక్బుల్, మబ్బు రామరాజు, కొల్లూరి రాజేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, చిన్న, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు జమ్ముల శ్రీకాంత్ సంతు యాదవ్ పార్షపాకుల శేఖర్ , రావుల కేశవులు రేష్మ బేగం రెహానా బేగం , కుమార్, పడకంటి వెంకటేష్,దున్న సురేష్ నరేందర్ నవీన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



ఎర్రకుంట చెరువును పరిశీలించిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

## ఎర్రకుంటను సుందరీకరిస్తాం

**మినీ ట్యాంక్ బండ్‌లా మారుస్తాం : డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, మార్చి18 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ,32వ డివిజన్‌లోని ఎర్రకుంట చెరువును సుందరీకరిస్తాం అని డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి కార్పొరేషన్ కమిషనర్ రామంజుల రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి చెరువును పరిశీలించారు. ఎర్రకుంట చెరువును పునరుద్ధరణ చేసి చుట్టూ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి ప్రజలకు పర్యాటకులకు ఆకర్షణయుతంగా ఉండేలా రూపొందించాలని అధికారులకు సూచించారు. మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి అద్భుతంగా తయారు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ వెన్నెలరఘు, 32వ డివిజన్ ఇంచార్జ్ కనికే శ్రవణ్ కుమార్, మురళి, రమేష్, చందు, వేణు,వెంకటేష్, సిద్దు, రాకేశ్, అంజి, చిన్న పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**-రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్లో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో నూతన షాదీ ఖానా కోసం రూ.3కోట్ల నిధులకు జీవో అమలైందన్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా కఠోర ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందులుఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముస్లిం సోదరుల తో కలిసిఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ సునేంద్ర, వైస్ చైర్మన్ బాదన రమేష్, ఆర్‌డిఓ సురేష్, ఎమ్మార్వో తబిత, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**గద్వాల మార్చి 18,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని నల్లకుంట ఉర్దూ భవన్ లో బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సంఘ ప్రతినిధులు, నేతలు ముఖ్య అతిథులను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఖర్జూరం పండ్లు తినిపించుకున్నారు. అలాగే కలెక్టర్, ఎమ్మెల్యే, ఇతర అతిథులు ముస్లిం సోదరులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ ఛైర్మన్ శంకర్, మైనారిటీ సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి అధికారిణి సుష్మిత, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, ఆర్‌ఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ కిట్స్ పంపిణీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ముస్లిం సభ్యులకు రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిస్మిల్లాహ్ మజీదులో ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు, రంజాన్‌పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, మునిసిపల్ ఛైర్మన్ తీగల సునేంద్ర, వైస్ ఛైర్మన్ బాదం రమేష్, స్థానిక కౌన్సిలర్స్ నిజాం, నజీమా, ఆసిఫా బేగం, ఖాదర్, కూచుకుల్ల సింధు, నాయకులు, ముస్లింమత పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి : మాజీ మంత్రి

**జడ్చర్ల, మార్చి 18 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలోని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో పవిత్రరంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రిడా.సి.లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లా ఆశీస్సులు అందరిపైనా ఉండాలన్నారు. మాజీ మంత్రి రంజాన్ మాసం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతి నెలకొనాలని కోరుకున్నారు.

## బెట్టింగ్ యాప్స్‌పై పోలీసుల నిఘా

**గద్వాల మార్చి 18, ప్రభాతవార్త:** ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, ఈజీ మనీ స్కీమ్స్‌పై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంచినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. అంతే కాకుండా ఉగాది, రంజాన్ పండుగల వేళ సోషల్ మీడియా వేదికగా వచ్చే లింక్స్ క్లిక్ చేసి మోసపోవద్దు. శ్రేయస్కరం అని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... కష్టపడకుండా, ఈజీగా డబ్బు సంపాదించాలని ఆశతో కొంతమంది తప్పుడు మార్గాలను ఎంచుకుంటూ సైబర్ మోసాలకు గురవుతున్నారు. ఇట్టి విషయమై జిల్లాలో పోలీస్ కళ బృందం ద్వారా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ వారియర్స్ ద్వారా, జిల్లా సైబర్ సెల్ సమన్వయం చేసుకుంటూ జిల్లా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేసి, ప్రజలను చైతన్యం చేసినప్పటికీ, ఇంకా జిల్లాలో కొంతమంది అక్కడక్కడ సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారు. ఫలితంగా చిన్న మొత్తం నష్టాలతో వారి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతూ, రోజువారీ అవసరాలు, వైద్య ఖర్చులు కూడా తీర్చుకోలేని పరిస్థితి ఎదురవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో కొంతమంది బయట అప్పులు చేసి ఇబ్బందులు పడుతుండగా, మరికొందరు పెద్ద నష్టాల కారణంగా తీవ్ర ఆత్మవేదనకు గురవుతూ కుటుంబాలను కష్టాల్లోకి నెట్టేస్తుంది అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాడి రైతుల సంక్షేమానికి కృషి

**గద్వాల మార్చి 18,ప్రభాతవార్త:** ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని, అందులో భాగంగానే పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమానికి సంబంధించిన ప్రచార వాహనాన్ని బుధవారం కలెక్టరేట్ ఆవరణలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 1.08 లక్షల పాడి పశువులు ఉన్నాయన్నారు. నాలుగు నెలలు నిండిన దూడలతో పాటు ఆవులు, ఎద్దులు, గేదెలకు ఈ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ చెబితే టీకాలు వేసిన అనంతరం భారత్ పశు డేటాబేస్‌లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పశువైద్య సిబ్బంది టీకాలు వేసేందుకు ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు సంబంధిత గ్రామస్థులు తమ పశువులను ఒక చోటికి తీసుకు వస్తే టీకా కార్యక్రమం సజావుగా సాగుతుందన్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రచార వాహనాన్ని ప్రారంభించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, ఏడీలు రమేష్, వెంకట నారాయణ, ఆయా మండలాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రుణాలు అందించి ఆర్థిక తోడ్పాటు ఇవ్వాలి

- ◆ రుణ ప్రణాళిక లక్ష్యం చేరుకోవాలి
- ◆ మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 18, ప్రభాతవార్త:** జిల్లాలో వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన, సంక్షేమ, స్వయం ఉపాధి కల్పన పథకాలకు బ్యాంకర్లు ఉదారంగా రుణాలు అందించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల కన్సల్టేటివ్ కమిటీ (డిసిసి), డిఎల్ఆర్‌సి సమావేశంలో ఆమె బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా 2025అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు గల మూడవ త్రైమాసికానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక అమలు పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఇతర బ్యాంకింగ్ కార్యకలాపాల్లో సాధించిన పురోగతిపై బ్యాంకర్లు, జిల్లా అధికారులతో చర్చించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళికలో డిసెంబర్ 31,2025 నాటికి రూ.10,565.61 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యానికిగాను బ్యాంకులు రూ. 7,056.80 కోట్ల రుణాలు విడుదల చేసి 66.79 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో వివిధ పథకాల కింద వచ్చిన దరఖాస్తులు మంజూరైనవి, పెండింగ్‌లో ఉన్నవి, తిరస్కరించిన దరఖాస్తుల వివరాలనుబ్యాంకర్లు, శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా అమలవుతున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన (పిఎంఇజిపి) పథకంలో 222 శాతం లక్ష్య సాధన చేసినందుకు ఆ శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించి, వాటి స్థితిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. కొన్ని బ్యాంకులు రుణాల పంపిణీ లక్ష్యాలను తక్కువగా సాధించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మైక్రో, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈఎస్), వ్యవసాయం, స్వయం ఉపాధి పథకాలు, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల పథకాల కింద పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే విడుదలచేయాలని సూచించారు. బ్యాంకులు తమరుణ ప్రణాళిక లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో బ్యాంకర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయం ఎంపొందించుకుని సమస్యలనువెంటనే పరిష్కరించి, ఎక్కువ సంఖ్యలో యూనిట్లు స్థాపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మత్స్యకారసహకార సంఘం, జిల్లా పశుసంవర్ధకశాఖ, డి.ఆర్.డి.ఎ మరియు ఇతర శాఖల ద్వారా అమలవుతున్న పథకాల కింద దరఖాస్తుల స్థితిపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి లీడ్‌బ్యాంక్ మేనేజర్‌తో అధికారులు నిరంతరం సమన్వయం చేయాలని సూచించారు. అలాగే, దరఖాస్తులను ఆమోదించడం, తిరస్కరించడం లేదా పెండింగ్‌లో ఉంచడానికి గల కారణాలను బ్యాంకర్లు సంబంధిత శాఖలకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. తద్వారా లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు వీలవుతుందని తెలిపారు. ప్రాధాన్యతా రంగాలు ప్రభుత్వ పథకాలకింద రుణాల పంపిణీని వేగవంతం చేసిలక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కుష్బూ గుప్తా

**నాబార్డు రుణ అంచనాలు పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ విడుదల..**

2026,27 ఆర్థిక సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లా ప్రాధాన్యతా రంగానికి నాబార్డు రుణ అంచనాలు పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి)ను ప్రతి సంవత్సరం నాబార్డు తయారు చేస్తుంది. ఇది జాతీయ ప్రాధాన్యతలు, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాలు, అనుబంధ మద్దతు, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలో అందుబాటులో ఉన్న భౌతిక సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడుతుంది. దీన్ని ఆధారంగా జిల్లా లీడ్ బ్యాంక్ వార్షిక రుణ ప్రణాళికను (ఎసిపి) తయారు చేస్తుంది. 2026,27 జిల్లా ప్రాధాన్యతా రంగానికి నాబార్డు రూ. 9024.36 కోట్ల అంచనాలను తయారు చేసింది. దీనిలో ప్రధానంగా పంట రుణాలు రూ. 2816.02 కోట్లు, వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం స్థిర మూలధనం రుణం రూ. 2361.52 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు రూ. 591.42 కోట్లు, సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ) 2467 కోట్లుగా అంచనా వేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, నాబార్డ్ డీ.డి.ఎం.షణ్ముఖ చారి, ఎల్‌డిఎం.చంద్ర శేఖర్, పరిశ్రమల శాఖ జిఎం.యాదయ్య వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఆహ్లాదభరితంగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్యటన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:** 35 సంవత్సరాల చరిత్ర కలిగిన నాగర్‌కర్నూల్ క్లబ్‌నిలయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా॥.మహేంద్రకుమార్‌రెడ్డి ఆఫీసియల్ పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం సందర్శించారు. మొదటగా పట్టణానికి అవుట్ స్కర్ట్స్‌లో ఉన్న జ్ఞానేశ్వరా అరక్షిత బాలికల ఆశ్రమం దగ్గర గవర్నర్‌ను క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆహ్వానం పలికారు. అనంతరం ఆశ్రమంలో నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుకరించిన వాటర్ ప్యూరిఫైర్ ప్లాంట్‌ని డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆశ్రమం మెయిన్ రోడ్‌లో ఉన్నందున కేవలం అందులో ఉన్న వారికే కాకుండా బాటసారులకు, కాలి నడకన వెళ్లే శివ స్వాములకు కూడా ఈ నీటి ప్లాంట్ ఉపయోగపడుతుందని, ఈ ప్యూరిఫైర్‌ని గత సంవత్సరం గవర్నర్ కోటేశ్వరరావు క్లబ్‌కి అందించారని మాజీ గవర్నర్ రాధాకృష్ణ గవర్నర్‌కి తెలిపారు. అనంతరం హిమాలయ హోటల్‌లో బోర్డు ఆఫ్ డైరెక్టర్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తరువాత క్లబ్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాల సేవలకు అవకాశం ఉంటుందని, క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం అని, సేవలు ఇలాగే కొనసాగించాలని కోరారు. నాగర్ కర్నూల్ క్లబ్ తమ క్రమశిక్షణతో డిస్ట్రిక్ట్ లో ఒక ప్రత్యేకత పొందిందని, సేవకార్యక్రమాలు క్రమం తప్పకుండా చేయడంతో పాటు అడ్మినిస్ట్రేషన్ విభాగంలో సకాలంలో ఇంటర్నేషనల్ మరియు డిస్ట్రిక్ట్ డ్యూస్ చెల్లించడం, డిస్ట్రిక్ట్ నుండివచ్చిన ఆదేశాలు సక్రమంగా అమలు చేయడం, సభ్యత్వం పెంపొందించడం ద్వారాక్లబ్ ఖ్యాతిని మరింత పెంచారని క్లబ్ సభ్యులని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి గవర్నర్ చేతుల మీదుగా రూ.13వేల విలువ కలిగిన సౌండ్ సిస్టమ్‌ను దేవల్ తిరుమలాపూర్ పాఠశాలకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు మహంకాళి ప్రకాష్, ఇటీవల అదే పాఠశాలలో పదవీ విరమణ పొందిన సీనియర్ సభ్యులు దర్శి రాజయ్యలు పాల్గొన్నారు. అదేవిధంగా సభ్యుల సహకారం తో సిరసవాడ పాఠశాల విద్యార్థుల కోసం తెప్పించిన రూ.16వేల విలువ కలిగిన 35 స్పోర్ట్స్ డ్రెస్సులను గవర్నర్‌ముందు ఉంచారు. త్వరలో సిరసవాడ పాఠశాలలో పంపిణీ చేస్తామని అధ్యక్షులు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంలో క్లబ్ అధ్యక్షులు స్వంత గ్రామము అయిన కారుకొండ ప్రైమరీ పాఠశాలకు కూడా రూ.13వేల సౌండ్ సిస్టమ్‌ను పాఠశాల కు వెళ్లి ఇవ్వనున్నట్లుగవర్నర్‌కు తెలిపారు. ఈ సేవకార్యక్రమాలకు మాజీ గవర్నర్ రాధాకృష్ణ, సభ్యులు హకీమ్ విశ్వ ప్రసాద్, దొడ్ల రాధా రాజవర్ధన్ రెడ్డి, దర్శి రాజయ్య, వాస లక్ష్మి రాఘవేందర్, తెప్ప శ్రీను, రామకృష్ణారెడ్డి, సురేష్ కుమార్‌లు ఆర్థికంగా సహకరించారు. సేవా కార్యక్రమాల తరువాత క్లబ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ చేతుల మీదుగా మాజీ అధ్యక్షులను సన్మానించారు. మాజీ గవర్నర్ రాధాకృష్ణ, మాజీ అధ్యక్షులు దర్శి రాజయ్య, రాచూరి వెంకట రాజ, దొంతు శంకర్, డిస్ట్రిక్ట్ మెంబెర్ షిప్ కో ఆర్డినేటర్ హకీమ్ విశ్వ ప్రసాద్, లక్ష్మి నరసింహ గౌడ్, కాబినెట్ మెంబర్ చంద్ర శేఖర్ రెడ్డి, వాస రాఘవేందర్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, కాబినెట్ మెంబర్ దొడ్ల ఇందుమతి, కాబినెట్ మెంబర్ దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, జోన్ ఛైర్ పర్సన్ దొడ్ల రాధా రెడ్డి, కాబినెట్ మెంబర్ తెప్ప శ్రీను, రామచంద్ర రెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, రామకృష్ణరెడ్డిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



పాఠశాలకు సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

## 100 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్

**కల్వకుర్తి, మార్చి18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణ స్థలాన్ని సందర్శించి, ఇప్పటివరకు పూర్తైన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి రాజీ పడకుండా నిర్మాణాన్ని కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అవసరమైన వనరులు సమకూర్చి నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు ఈ ఆసుపత్రి కీలకమని జిల్లాకలెక్టర్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో షెడ్యూల్డ్ కులాలకు కేటాయించాల్సిన36 షాపింగ్ కాంప్లెక్స్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటికే విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం డ్రా విధానంలో షాపుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్



శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న రిజ్వాన్ బాషా షేక్

## గణనను పకడ్బందీగా నిర్వహించాలి

**గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల మార్చి 18,ప్రభాతవార్త:** సెన్సెస్ పై శిక్షణ పొందిన అధికారులు మొదట చేపట్టే ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్అన్నారు. బుధవారం గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జనగణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 లో మొదట ఇండ్ల గణన, 2027లో జనాభా గణన పూర్తి డిజిటలైజేషన్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనెల 24 నుంచి 26 వరకు సెన్సెస్ పై టెక్నికల్ అసిస్టెంట్స్, క్లర్కులు, తదితరులకు రెండో దశ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సెన్సెస్ పై శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, ట్రైనర్లు చెప్పిన ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్యూమరేటర్లుగా ప్రాథమిక స్థాయి టీచర్లను, సూపర్వైజర్లుగా హై స్కూల్ స్థాయి ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. గణన చేసే సమయంలో అధికారులపై బయట వ్యక్తుల ప్రమేయం లేకుండా చూడాలని, సేకరించిన సమాచారాన్ని లీక్ చేస్తే బాధ్యులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్, సిపిఓ పాపయ్య, ట్రైనర్ సుల్తాన్, సంబంధిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్ విండో చైర్మన్, కాంట్రాక్టర్ బండారు శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 18 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ సింగిల్ విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ బండారు శ్రీనివాస్‌రెడ్డి (57) బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనచోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...నాగర్ కర్నూల్ మండలం వనపట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి నాగర్ కర్నూల్ సింగిల్ విండో చైర్మన్‌గా, మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అదేవిధంగా కాంట్రాక్టర్, వనపట్ల వద్ద కాంక్రీట్ క్రషర్ వ్యాపారం నిర్వహించేవారు. బుధవారం ఇంట్లో భార్య, కుటుంబ సభ్యులు లేని సమయంలో కంకర క్రషర్ వద్ద ఉన్న ఇంట్లో ఉరివేసుకొని ఉండటంతో మధ్యాహ్నం తర్వాత ఇంటికి వచ్చిన భార్య శ్రీనివాస్‌రెడ్డి ఉరివేసుకొని ఉండడాన్ని గుర్తించి అక్కడ ఉన్న వారితోపాటు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అతనిని వెంటనే కొల్లాపూర్ చౌరస్తాలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు... ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఉరి వేసుకున్న గదిలో తన చావుకి నలుగురు కారణమంటూ సూసైడ్ నోట్ రాసి ఉంచినట్లు తెలిసింది. పోలీసులు ఆ లేఖను స్వాధీనం చేసుకొని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా వ్యాపారానికి సంబంధించిన అంశాలతో పాటు ఆర్థిక అంశాలు కూడా ఆయన మృతికి కారణంగా పలువురు చర్చించుకుంటున్నారు. నలుగురిలో ముగ్గురు అతని స్వగ్రామమైన వనపట్లకు చెందిన వారు కాగా, మరో ఒక వ్యక్తి గగలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా ఆలేఖలో పేర్కొన్నట్లు సమాచారం. మృతదేహాన్ని జనరల్ ఆసుపత్రి మార్చురీలో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పరిశీలించి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

## యెన్నంకు రిటర్న్ గిఫ్ట్ !

(మొదటి పేజీ తరువాయి)

నుంచి వచ్చిన ఈ విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో అసాధారణ విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం పోటీ ప్రపంచంలోప్రైవేట్ విద్యా సంస్థల ఆధిపత్యం ఉన్న సమయంలో, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇలాంటి ఫలితాలు సాధించడం గొప్ప సందర్భం అని విద్యావేత్తలు చెబుతున్నారు. ఇది కేవలం వారి ప్రతిభకే కాదు, ఉపాధ్యాయుల విద్యా వాలంటీర్ల అంకితభావానికి, సరైన మార్గదర్శకత్వానికి నిదర్శనంగా చెప్పవచ్చు. రోజువారీ కష్టాలను ఎదుర్కొంటూ, తమ లక్ష్యాన్ని మరిచిపోకుండా కృషి చేసిన ఈ విద్యార్థులు ఇతరులకు ప్రేరణగా నిలుస్తున్నారు. ఈ విజయాన్ని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తనకు విద్యార్థులు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చినట్లుగా భావించడం ప్రత్యేకత. గత కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలఅభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యార్థుల ప్రోత్సాహానికి ఎమ్మెల్యే తీసుకున్న చర్యలకు ఇది ప్రత్యక్ష ఫలితం. పాలమూరు విద్యార్థులు సాధించిన ఈ ఘనత ఆయనకు గర్వకారణంగా నిలిచింది. ఎమ్మెల్యే కూడా విద్యార్థులను అభినందిస్తూ, వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో రెసిడెన్షియల్, కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా 30 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో విజయానికి కీలకంగా మారింది. జిల్లా విద్యాశాఖ సహకారంతో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం, విద్యా వాలంటీర్ల యొక్క కృషి ద్వారా ఈ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించారు.

**రూ.12వేలు నాలుగు ఏండ్లు :** ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన ప్రతి విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రూ.12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు స్కాలర్‌షిప్ అందనుంది. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల కుటుంబాలకు ఊరటనిస్తూ, వారి విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోకుండా నిలబెడుతుంది. ముఖ్యంగా పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఇది గొప్ప ప్రోత్సాహం. ఈ విజయానికి అసలు బలమైన పునాది గొల్లపల్లి తపోవనం వద్ద నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరమే. "మహబూబ్ నగర్ ఫస్ట్" మరియు "వందేమాతరం ఫౌండేషన్" సంయుక్త ఆధ్వర్యంలో 30 రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణలో విద్యార్థులకు క్రమబద్ధమైన పాఠ్య ప్రణాళికతో పాటు పరీక్షా విధానం పై పూర్తి అవగాహన కల్పించారు. ప్రతిరోజూ ప్రాక్టీస్ టెస్టులు, సందేహ నివృత్తి తరగతులు, వ్యక్తిగత దృష్టితో బోధన వంటి అంశాలు ఈ శిబిరాన్ని ప్రత్యేకంగా నిలిపాయి. సబ్జెక్ట్‌పై లోతైన అవగాహన, సమయ నిర్వహణలో నైపుణ్యం, ప్రశ్నలను అర్థం చేసుకుని సమాధానం ఇవ్వగల సామర్థ్యం ఈ శిక్షణ వల్ల విద్యార్థుల్లో పెరిగాయి. దీంతో వారు పరీక్షల్లో ఒత్తిడిని అధిగమిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలిగారు. ఇంకాఒక ముఖ్యమైన అంశం ఉపాధ్యాయుల పాత్ర. ప్రభుత్వ పాఠశాలల టీచర్లువిద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పాఠ్యాంశాలపై స్పష్టత ఇవ్వడం, నిరంతరం ప్రోత్సహించడం ద్వారా వారికి బలమైన మద్దతుగా నిలిచారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహిస్తూ, చదువుపైదృష్టి పెట్టేలా సహకరించారు. పాలమూరు విద్యార్థులు సాధించిన ఈ విజయం కేవలం ఒక పరీక్షా ఫలితం కాదు ఇది గ్రామీణ విద్యా వ్యవస్థలో ఉన్న శక్తిని ప్రపంచానికి చూపించిన గొప్ప ఉదాహరణగా భావిస్తున్నారు. సరైన మార్గదర్శకత్వం, పట్టుదల, అవకాశాలుకలిస్తే ప్రభుత్వపాఠశాలల నుంచే జాతీయ స్థాయి విజయాలు సాధ్యమని ఈ ఘనత నిరూపించింది. ఈ విజయం పాలమూరులో విద్యారంగానికి కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు మార్గం సుగమం చేస్తుందని విద్యావేత్తలు భావిస్తున్నారు.

## బ్యానర్లు తొలగింపు సరికాదు

**మహబూబ్‌నగర్, మార్చి 18 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హోర్డింగ్స్ పై ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగింపు సరికాదని మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తెలిపారు. పార్టీ నాయకులు వేసిన బ్యానర్లు తొలగించాలని డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామాంజులా రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు పీఏ పేరుతో హోర్డింగ్ నిర్వాహకులకు ఫోన్లు చేసినట్లు చెప్పారు. బ్యానర్లు తీయకుంటే ఇతర బ్యానర్లు కట్టవద్దని, హోర్డింగ్స్ తొలగిస్తామనిబెదిరించారని పేర్కొన్నారు. కార్పొరేషన్ అధికారులు దగ్గర ఉండి తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఉగాది, రంజాన్ కోసం ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ పై ఉన్న బ్యానర్లు తొలగించడం బాధాకరమని తెలిపారు. మీ ముగ్గురి బ్యానర్లు ఒక్కటే ఉండాలా..? ఇతర పార్టీ బ్యానర్లు కట్టవద్దా అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని కోరారు. హోర్డింగ్ నిర్వాహకులకు డబ్బులు చెల్లించి పార్టీ నాయకులు..కార్యకర్తలు అభిమానంతో కట్టుకున్న బ్యానర్లు తొలగించడం బాధాకరమని పేర్కొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**గద్వాల మార్చి 18,ప్రభాతవార్త :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల, ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లనుపరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలనిఅధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్‌రూమ్ తప్పని సరిగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్‌ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలన్నారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులుఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ ఉషారాణి, శివ శంకర్ ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.